నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం
8 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

## టీడీపీ వ్యూహంతో...
# వైసీపీలో అంతర్మథనం






**జిల్లాలో దూకుడు పెంచిన టీడీపీ**

- భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో పథకాలు
- అధికారమే ఆలంభనగా టిడిపి మేనిఫెస్టో
- రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం స్థాయిలో విస్తృత ప్రచారం
- జిల్లా వ్యాప్తంగా జన బాహుళ్యంలో చర్చ జరిగే విధంగా చర్యలు




**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ఎన్నికలు దగ్గరపడుతోన్న కొలది టిడిపి స్పీడు పెంచింది.చంద్రబాబు జైలులో ఉన్నప్పుడు స్థబ్దుగా ఉన్న టిడిపి శ్రేణులు చంద్రబాబు మళ్ళీ యాక్టీవ్ కాగానే ఒక్కసారిగా జూలు విదిల్చాయి. ఒక చంద్రబాబు అరెస్టు విషయంలో సానుబూతి పవనాలు, జనసేన కలయితో వచ్చిన ఊపుతో ఒక్కసారిగా రణ క్షేత్రంలోకి దూకాయి.వైసిపి అభ్యర్థులను ఖరారు చేస్తున్న క్రమంలో జరుగతోన్న రాజకీయ పరిణామాలు టిడిపి కి అనుకూలంగా మారుతున్నాయన్న భావనలో నేతల దగ్గర నుంచి నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలో పార్టీ శ్రేణులు దూకుడు పెంచాయి.ఒక వైపు ఆపరేషన్ ఆకర్షను చేపడుతూనే మరో వైపు మేనిఫెస్టోను జన బాహుళ్యంలోకి తీసుకువెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక వైపు చంద్రబాబు పార్లమెంట్ వారీగా సభలు నిర్వహిస్తుండగా, నియోజకవర్గం వారీగా మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గం ఇన్‌చార్జీలు ఇంటింటికి తిరుగుతున్నారు.ఇక దశలో అధికార పార్టీ కంటే టిడిపి, జనసేన నేతలే స్పీడుగా ఉన్నట్లు తెలుస్తోంది.ఇదిఇలా ఉండగా, ప్రతి ఇంటికి భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో ముందుకు సాగుతోన్న టిడిపి హామీల సిక్సర్ కొట్టింది..ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక నుంచి మరో ఎత్తు అంటూ వ్యూహాత్మకంగా ముందుకు దూకుకు వెళుతోంది.ఉమ్మడి గుంటూరు జిల్లాలో విసీతంగా పర్యటిస్తున్న టిడిపి ముఖ్యంగా పల్నాడు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గాలను తమ ఖాతా వేసుకోవాలన్న భావనతో అడుగులు వేస్తుంది. ఈ విషయంలో ఇప్పటికే జిల్లా సీనియర్ నేతలతో చర్చించినట్లు సమాచారం ఉంది.ఇదిలావుండగా,అధినేత వైసిపి హామీలకు అనుగునంగా మరింత పదును ఎట్టి మ్యానిఫెస్టోను అందరి దృష్టికి తీసుకెళ్ళడంలో టిడిపి శ్రేణులు సఫలమయ్యాయి. కాగా, సంపద సృష్టించడంలో ఇప్పటి వరకు దృష్టి సారించిన చంద్రబాబు అధికారమే ఆలంబనగా సంక్షేమ బాట పట్టినట్టు ప్రకటించిన మేనిఫెస్టో కారణంగా తెలుస్తోంది. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రూపొందించిన టిడిపి ఇందులో ప్రధానంగా 'మహాశక్తి పథకం కింద నాలుగు అంశాలను పొందు పరిచారు. ఇందులో ఆడబిడ్డనిధి దీనిలో 18 ఏళ్ళు నిండి ప్రతి మహిళకు నెలకు రూ.15మ్యానిఫెస్టో ఆద్యాంతం మహిళల సంక్షేమానికే ఎక్కువగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏడాదికి రూ.18 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.రెండవది బిడ్డ కు వందనం బిడ్డవున్న ప్రతి తల్లికి ఏటా రూ.15వేలు ఇవ్వాలని నిర్ణయించారు. దీపం పథకం ఏడాదికి ప్రతి కుటుంబానికి మూడు సిలండర్లు ,నాలుగవ హామీ జిల్లాలో ప్రయాణించే ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం అంటూ నాలుగ హామీలను గుప్పించారు.

అయితే ఈ హామీలలో ఉన్న ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకున్న వైసిపి అందుకనుణంగా విమర్శల దాడి చేస్తుంది. మా హామీలను కాఫీ కొట్టి ఏదో ప్రజలను ఉద్ధరించాలని బూటకపు

మిగతా 3వ పేజీలో

## సంక్రాంతి వచ్చింది..
# సొంత ఊరికెళదాం ..

**తెలంగాణ నుంచి ఏపీకి తరలుతున్న వాహనాలు**



**నరసరావుపేట మేజర్ న్యూస్**

భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగ అంటే సంక్రాంతి పండుగే. ఈ పండుగకి సొంతూళ్లు వెళ్లే వారితో టోల్?గేట్ల వద్ద వాహనాలు బారులుతీరుతాయి. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. తెలంగాణలో ఈ నెల 12 నుంచి 17 వరకు, ఏపీలో ఈ నెల 9 నుంచి 18 వరకు ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. గత రెండు రోజులుగా హైదరాబాద్ నుంచి విజయవాడకు సుమారు లక్షల్లో వాహనాలు వెళ్లాయంటేనే సంక్రాంతి విశిష్టతను అర్థం చేసుకోవచ్చు. సొంతూళ్లకు వెళ్లిన వారిలో 90 శాతం మంది సొంత వాహనాలతో వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. గత రెండు రోజుల్లో హైదరాబాద్ నుంచి విజయవాడకు లక్షల వాహనాలు వెళ్లినట్లు టోల్ ప్లాజా గణాంకాలు చెప్తున్నాయి . పండగ నాటికి గణాంకాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది. పండుగ కోసం వెళ్తున్న వాళ్లలో 90 శాతం మంది వ్యక్తిగత

మిగతా 3వ పేజీలో



## జిల్లాలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**మాచర్ల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా లోని గురజాల నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి సుడిగాలి పర్యటన చేశారు. తొలత మాచర్ల మండలం కొప్పునూరు గ్రామం లో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ రోగులు, వైద్యులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు, సచివాలయం సిబ్బందితో మాట్లాడారు.నాగుల వరంలోని పీ.వీ.టి.జి ఓటర్స్ వెరిఫికేషన్ సెంటర్ పరిశీలించారు. మాచర్ల మండలం, నాగులవరం,భోథనం పాడు చెంచు కాలనీలో పి.వి.జి.టి ఓటర్స్ వెరిఫికేషన్ చేశారు.ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి రమాకాంత్ రెడ్డి, తహశీల్దార్ డానియల్, ఎంపీడీవో కోటేశ్వరరావు, డి ఎల్ డి ఓ గబ్రు నాయక్, డాక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వము ఇచ్చే పెన్షన్ లో రూ 100 కట్...!? “దివ్వెల” ఆరోపణ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

నిరుపేదలకు, వృద్ధులకు ప్రభుత్వము ఇచ్చే పెన్షన్ లో ఈ నెలలో రూ 100 కట్...లేదంటే వచ్చే నెల నుంచే మీకు పెన్షన్ కట్..చేస్తామంటూ వాలంటీర్లు హుకుం జారీ చేస్తున్నారని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఆరోపించారు. సత్తెనపల్లి నియోజక వర్గ పరిధిలో ఉన్న వాలంటీర్లు హుకుం జారీ చేయడాన్ని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అతను రాజకీయాల్లోకి రాక ముందు వృత్తిరీత్యా న్యాయవాది... తరువాత రాజకీయ నాయకులు... ప్రస్తుతం రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యు లు అంబటి రాంబాబు. ఆయనకు న్యాయవ్యవస్థ అన్నా, రాజ్యాంగ వ్యవస్థ అన్నా ఎలాంటి గౌరవం, నమ్మకము లేదు. ఉంటే గత సంత్సరం సంక్రాంతి సంబరాలు నిర్వహణ పేరుతో చట్ట విరుద్ధం అయిన లాటరీ టికెట్ ల అమ్మకాలు జరిపితే గౌరవ న్యాయస్థానం ఆదేశాల మేరకు క్రిమినల్ కేసు నమోదు అయిన చలనం లేకుండా పోయిందని పేర్కొన్నారు. అంతేకాకుండా పలుమార్లు ప్రతిపక్ష పార్టీలు ఆ విధానాన్ని పూర్తిగా తప్పుపట్టారు. అయినా ఆ విధానం మార్చుకోలేదు. కానీ ఈ సంవత్సరం మాత్రం ఎంట్రీ పాస్ అనే పేరుతో... రశీదు లో లక్కీ డిప్ అని ఉందని దివ్వెల అన్నారు. చట్టవిరుద్ధమైన టిక్కెట్లను అమ్మించటం, వాలంటీర్ల ద్వారా లబ్ధిదారులను పథకాలు కట్ చేపిస్తామని పరోక్ష బెదిరింపులు పాల్పడటం, వారికి అంటగట్టటాన్ని దివ్వెల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా వై.సి.పి ద్వితీయ శ్రేణి నాయకుల చేత కూడా ఈ చట్ట విరుద్ధ మైన టికెట్లను అమ్మించటం, వారి విలువను దిగజార్చటమేనని దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. వెంటనే అధికారులు ఈ చట్ట విరుద్ధ మైన విధానం పై చర్యలు తీసుకోవాలని దివ్వెల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## నేటి నుంచి సత్తెనపల్లిలో “కన్నా”ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం తెలిపారు. ఈ నెల 8, 9 తేదీలలో కబడ్డీ పోటీలను సత్తెనపల్లి పట్టణం, విద్యా కేంద్రం కాలేజ్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ నెల 13న సత్తనపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ముగ్గుల పోటీలు జరుగుతాయని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు,మహిళలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## మహిళా అనుమాదాస్పద మృతి



కారంపూడి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణ శివారు లోని కారంపూడి తండా కి చెందిన రామావత్ దేవి భాయ్ అనుమానాస్పద మృతి చెందింది భార్యాభర్తలు బర్మానాయక్ దేవిభాయి మిర్చీ కల్లానికి కాపలాగా రాత్రి వెళ్ళగా తెల్లవారే సరికి దేవిబాయి విగతజీవిగా పడి ఉండడం గ్రామస్తులకు తెలిసింది అనంతరం సమా చారం అందుకున్న పోలీస్ శాఖ సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గురజాల తరలించారు మృతురాలు భర్త బర్మా నాయక్ ఆమెతో గొడవపడి ఆమెని హింసించి హత్య చేసి నట్లుగా మృతురాలు బంధువులు తెలిపారు దీనిపై పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది మృతురాలు దేవి బాయి కి ఒక అమ్మాయి ఇద్దరు అబ్బాయిలు ఉన్నట్లుగా తెలుస్తోంది దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.?

## మదర్ తెరిసా సేవా సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



మాచర్ల, మేజర్‌న్యూస్

మదర్ తెరిసా సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ని వ్యవస్థాపక అధ్యక్షులు మరియు గౌరవాధ్యక్షులు ఫాదర్ మోపూరు రాయపరెడ్డి మరియు జక్కిరెడ్డి మరిరెడ్డి, ప్రముఖ లాయర్ నాగిరెడ్డి శనివారం మాచర్ల పట్టణంలో మదర్ తెరిసా సేవా సమితి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది వారు మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే భావంతో ఈ సేవా సంస్థ పనిచేస్తున్నట్లు, పేదలకు కుష్టు రోగులకు పేదలకు సహాయం చేయటం సంస్థ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి నూతన అధ్యక్షులు గాదె కిరీటిరెడ్డి ప్రధాన కార్యదర్శి మోర భాస్కర్ రెడ్డి మరియు కసిరెడ్డి శాంతిరెడ్డి అందుకుల జోజి తుమ్మమ రెడ్డి పాపిరెడ్డి జక్కిరెడ్డి చిన్నపరెడ్డి ఈశ్వర్ రెడ్డి మహేష్ అందుకుల చంద్రయ్య ఫాదర్ బి రాయప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బిల్డింగును పడగొట్టి స్థలాన్ని కబ్జా చేసిన నాయకులు



కారంపూడి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి మండలం గాదెవారిపల్లి గ్రామంలో బడిని సైతం వదలని భూకబ్జా బకాసురులు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం సుమారు 15 సెంట్లు గల స్థలంలో స్కూల్ బిల్డింగ్ లో చదువుతున్న విద్యార్థులను అదే గ్రామంలోని వేరే స్కూల్ కి పంపించి స్కూల్ బిల్డింగ్ ను కూలదోసి స్థలాన్ని అధికార పార్టీ నాయకులు కబ్జా చేశారు.. పిల్లలని సైతం దూరంలోని వేరే స్కూల్ కి పంపి భవనాన్ని పడగొట్టారంటే ఆ శాఖ అధికారులపై పలు అనుమానాలు తలేత్తుతున్నా యి. ప్రభుత్వ స్థలంలోని బిల్డింగ్ ని పడగొట్టాలంటే పలు అనుమతులతో పాటు ఆయా శాఖ ఇంజనీర్ల ద్వారా శిథిలావస్తు వచ్చిందని సర్టిఫికెట్ తీసుకొని మండల పరిషత్ ఆధీనంలో ఉన్న స్కూళ్లను మండల పరిషత్ శాఖ అధికారులకు తెలియజేసి ఆ గ్రామ కార్యదర్శి ద్వారా స్కూల్ బిల్డింగ్ ని పడగొట్టాల్సి ఉంటుంది ఇదేమి జరగకుండానే పంచాయతీ, మండల పరిషత్ మరియు విద్యా శాఖ అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై స్కూల్ బిల్డింగ్ ని పడగొట్టడంపై పలు విమర్శలు తలేత్తుతున్నాయి. గ్రామంలోని చదువుకునే చిన్న పిల్లల్ని దూరం పంపించకుండా ఉండేందుకు అప్పటి ప్రభుత్వాలు స్కూల్ బిల్డింగులు ఏర్పాటు చేసి చిన్న పిల్లలు చదువుకునేందుకు వీలుగా అక్షరాభ్యాసం పెరిగేందుకు కృషి చేసాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత వైఎస్ఆర్ సిపి పాలనలో సైతం విద్యాభివృద్ధికి అనేక పథకాలు చేపట్టి నాడు నేడు పేరుతో ఆయా ప్రభుత్వ స్కూల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుండగా ఆ గ్రామంలో మాత్రం అధికార పార్టీ చెందిన నాయకులు మరియు కొంతమంది అధికారులతో కుమ్మక్కై స్కూల్ బిల్డింగ్ పడగొట్టడం ఎంతవరకు కరెక్ట్ అనేది అర్థం కాని ప్రశ్నగా మిగులుతుంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కలగజేసుకొని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని మరొక స్కూల్ బిల్డింగ్ ఏర్పాటు చేసి చదువుకుని చిన్న పిల్లల చదువుకునేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నా రు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు బయటయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం దిగివచ్చి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) సత్తెనపల్లి అధ్యక్షులు గుంట్ల పెద్ద వెంకయ్య, జిల్లా అధ్యక్షులు చంద్రకళ, కార్మికులు కమలమ్మ ,చిలక సునీత,యలగాల కోటేశ్వరి,మేడి సత్యవతి, మేడి ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు. మోకాళ్లపై నిలబడి కళ్ళు మూసుకుని వినూత్నమైన రీతిలో నిరసన తెలిపిన అంగన్వాడీలు. అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 28వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక తాలూకా సెంటర్లో ఏర్పాటుచేసిన సమ్మె శిబిర ంలో అంగన్వాడీలంతా మోకాళ్ళపై నిలబడి కళ్ళు మూసుకుని వినితమైన రీతిలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెన పల్లి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యద ర్శులు గుజ్జర్లపూడి సుజాత,ఎం అహల్య, సెక్టర్ లీడర్లు చాముండేశ్వరి, ధనల క్ష్మి జ్యోతి ,అంజలి మరియు సత్తెన పల్లి , ముప్పాళ్ళ,రాజుపాలెం, మండలాల నుండి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడి సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్న యువకులు




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, బలిజేపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చిరంజీవి అభిమాని, బుల్లితెర నటుడు ఒంగోలు శ్రీనివాసాచారితో పాటు కుర్రా మోహన్ సాయి మణీంద్ర, అనుమోలు బాలకృష్ణ, కొప్పరపు పవన్ కళ్యాణ్, కుంభా కోటేశ్వరరావు, ఆలా ప్రియ కుమార్, అనుమోలు హరీష్ బాబు, బోయిన శ్రీనివాసరావు, బొమ్మలాపురం నరసింహారావు, ఆలా వెంకటస్వామి తదితరులు ఉన్నారు. వీరంతా గ్రామానికి చెం దిన వివిధ సామాజిక వర్గాలకు సంబంధించిన విద్యావం తులైన యువకులు కావడం గమ నార్హం. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ... తామంతా చాలా కాలంగా పవన్ కళ్యాణ్ ని గమనిస్తూ వస్తున్నా మని, రాష్ట్ర శ్రేయస్సు పట్ల వారికి ఉన్న నిబద్ధత, వారిలోని నిజాయితీలు తమను అమితంగా ఆకర్షించాయి. కావున జనసేన పార్టీ విజయం కోసం తాము సైతం కష్టపడి పనిచేయడానికి సంకల్పించామని తెలి పారు. పార్టీలో చేరిన యు వకుల ను జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంక టేశ్వరరావు అభినందించారు. చేరిక సమయంలో వీరితోపా టు రాజు పాలెం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి వెంకట స్వామి, అంచుల అనీష్, సత్తెనపల్లి నియోజక వర్గ పార్టీ కార్యాలయ ఇంచార్జ్ సిరిగిరి మణికంఠ, ఉమ్మడి గుంటూ రుజిల్లా అధికార ప్రతినిధి తవిటి భావనారా యణ, నాయకులు అల్లం శెట్టి వెంకటేశ్వరరావు, గలభా మురళి, అంకా ళ్ళ దేవిడ్, పెమ్మా అత్తిలేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలుగులోకి తీసుకొచ్చేసంస్థ సాయి వికాస్‌స్కూల్






చిలకలూరిపేట , మేజర్‌న్యూస్

పట్టణంలో సుబ్బయ్యతోట నందు ఉన్న సాయి వికాస్ జి20 సమ్మిట్ అనే కొత్త కార్యక్రమమును నిర్వహిం చారు. ప్రధానమంత్రి నరేంద్ర మో డీ 2023 సెప్టెంబర్ నెలలో ఢిల్లీలో వన్ ఎర్త్ వన్ ఫ్యామిలీ వన్ ఫ్యూచర్ అనే నినాదంతో జి -20 సమ్మిట్ ను నిర్వహించారు .ఈ జి-20 సమ్మిట్ అనే కార్యక్రమం ఏ విధంగా నిర్వహి ంచార నే నేపథ్యంతో సాయి వికాస్ విద్యార్థిని, విద్యార్థులు అవగాహన కలిగించే విధంగా వివిధ దేశాలలో మాట్లాడే భాషలు, మతాలు, వారి సాంస్కృతిక, సాంఘిక, నాగరికతలు మరియు వారి ఆహారపు అలవాట్లను తెలుసుకొని వాటిని అందరికీ అర్థమయ్యే రీతిలో సృజనాత్మకతంగా వివరించారు. అదేవిధంగా చంద్రయాన్ 3 ని ఏ విధంగా మన భారతీయ శాస్త్రవేత్తలు విజయవ ంతం చేశారో ప్రయోగాత్మకంగా పరిశీలాత్మకంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ప్రోత్సహించినటువంటి సాయి వికాస్ విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందమునకు సాయి వికాస్ స్కూల్ డైరెక్టర్ నరిశెట్టి వీరాస్వామి మరియు ప్రిన్సిపాల్ యం సాయిబాబు అభినందనలు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా స్పందన రద్దు..

**నరసరావుపేట,మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం పర్యటన దృష్ట్యా ఈ నెల 8-1-2024 న జగనన్నకు చెబుదాం (స్పందన) రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి తెలిపారు. పల్నాడు జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## వివాహేతర సంబంధం నేపథ్యంలో మహిళ హత్య

**పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్ :** వివాహేతర సంబంధం నేపథ్యంలో మహిళ హత్యకు గురైన సంఘటన శనివారం సాయంత్రం జరిగింది . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాత గణేశుని పాడు గ్రామంలో పిడుగురాళ్ల పట్నానికి చెందిన వజ్రగిరి పాపులమ్మ (35) హత్యకు గురైంది. గ్రామానికి చెందిన దీకొండ కిరణ్ కుమార్ అనే వ్యక్తి తో పాపులమ్మల మధ్య గత కొన్నేళ్లుగా వివాహేతర సంబంధం నెలకొని ఉంది అన్నారు. అయితే కిరణ్ కుమార్ భార్య గత నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, పాపులమ్మకు భర్త కూడా మృతి చెందాడు. కిరణ్ కుమార్ హొటల్ లో వంట మాస్టర్ గా పనిచేస్తున్న క్రమంలో పాపులమ్మ అదే హొటల్లో పనిచేసింది. ఈ నేపథ్యంలో వీరి ఇరువురి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతుంది. అయితే పాపులమ్మకు కిరణ్ కుమార్ కు ముందుగా మరో వ్యక్తి నాగరాజు తో వివాహేతర సంబంధం కలిగి ఉంది. నాగరాజు పాపులమ్మల మధ్య అక్రమ సంబంధం కొనసాగుతుందన్న నేపథ్యంలో ఆమెకు కిరణ్ కుమార్ తో గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ క్రమంలోనే శనివారం పాపులమ్మ పాత గణేష్ ని పాడు లోని కిరణ్ కుమార్ ఇంటి వద్దకు వెళ్ళింది. ఈ సందర్భంగా వారిరువురు గొడవకు దిగడంతో కిరణ్ కుమార్ రోకలిబండతో పాపులమ్మ తలపై గట్టిగా మోదడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కిరణ్ కుమార్ అక్కడి నుండి పరారైనట్లు తెలిపారు. సంఘటన స్థలానికి గురజాల డిఎస్పి పల్లం రాజు , పిడుగురాళ్ల పట్టణ సిఐ పివి ఆంజనేయులు, ఎస్సై రబ్బాని, పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.

## సంక్రాంతి వచ్చింది.. సొంత ఊరికెళదాం ..

(మొదటి పేజీ తరువాయి)

వాహనాల ద్వారానే వెళ్లినట్లు పోలీసులు వివరించారు. ఆర్టీసీ ప్రత్యేక బృందాల సాయంతో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందరినీ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేలా చర్యలు తీసుకుంటున్నారు . టోల్‌గేట్ల వద్ద వాహనాలను క్రమ పద్ధతిలో పంపించేందుకు జీఎంఆర్ సిబ్బంది సాయం తీసుకున్నట్లు ట్రాఫిక్ డీసీపీ తెలిపారు. ఊర్లకు వెళ్లే ప్రయాణికులు ప్రజారవాణాకు తొలి ప్రాధాన్యమివ్వాలని.. గూడ్స్ వాహనాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయాణించొద్దని పోలీసులు సూచించారు. డ్రైవర్లు సైతం వాహనం యొక్క కండీషన్‌ను పరిశీలించుకున్న తర్వాతే రహదారిపైకి రావాలని పోలీసులు తెలిపారు. ప్రయాణికులు బస్టాండ్ల వద్దే బస్సులను, వాహనాలు ఎక్కాలని.. రహదారులపైకి పరుగెత్తుకొచ్చి వాహనాలను ఎక్కడం వల్ల ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాళ్లపైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. మరోవైపు సంక్రాంతి దృష్ట్యా హైదరాబాద్ నుంచి చాలా మంది సొంతూళ్లు వెళ్లిపోవడంతో పోలీసులు పలు కాలనీలో గస్తీ నిర్వహించారు. ముఖ్యంగా ఒంటరి ఇళ్లు, తాళాలు వేసిన ఇళ్లపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఎక్కడ దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

### అంజుమన్ ఏ ఇస్లామియా కమిటీతో సమావేశమైన

## మల్లెల రాజేష్ నాయుడు



**నాదెండ్ల మేజర్ న్యూస్ :** అంజుమన్ ఎ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు జనాబ్ షేక్ జాన్ పీరా, ముస్లిం పెద్దలు బషీర్ మేస్త్రి తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలపై చర్చించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాజేష్ నాయుడు పేర్కొన్నారు. సమావేశంలో బ్యారన్ నగర్ ప్రెసిడెంట్ షేక్ సైదా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ గని, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్ , కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, తులం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్మా చట్టం ప్రయోగించటం సరి కాదు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** అంగన్వాడీల పై ఎస్మా చట్టం ప్రయోగించడం జగన్ రెడ్డి బెదిరింపు రాజకీయాలకు నిదర్శనం.నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంగన్వాడీల పై ప్రయోగించిన ఎస్మా చట్టం పై నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ అరవింద బాబు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎస్మా చట్టం అంటే ఏంటో తెలుసుకోవాలని ఎస్మా చట్టాన్ని కేవలం ఎమర్జెన్సీ సర్వీసులైన రక్షణ,వైద్య శాఖల పై మాత్రమే ప్రయోగిస్తారని అరవింద బాబు గుర్తు చేశారు. జగన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి ఎస్మా చట్టాన్ని బెదిరింపు చట్టంగా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు.అంగన్వాడీల మీద,మున్సిపల్ కార్మికుల మీద ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం జగన్ రెడ్డి చేతకాని పాలనకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.జగన్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల సమస్యలను కళ్ళు ఉండి చూడలేని గుడ్డి ప్రభుత్వం గా మారిందన్నారు.కార్మికుల సమస్యలను జగన్ రెడ్డికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లేనని హక్కుల సాధన కోసమే అంగన్వాడీల ఉద్యమం చేస్తున్నారన్నారు. అంగన్వాడీల డిమాండ్లు న్యాయపరమైనవని వారి 25 రోజుల పోరాటం సహేతుకమైనదన్నారు. హక్కుల కోసం పోరాటం చేస్తున్న అంగన్వాడీల పై లాఠీ చార్జీలు చేసి,జైల్లో పెట్టడం వైసీపీ రాక్షస రాజకీయాలకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి,నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కనీసం అంగన్వాడిలా సమస్యలను కూడా వినకపోవడం సిగ్గుచేటన్నారు. అంగన్వాడీలది ఎమర్జెన్సీ సర్వీస్ కాదని అటువంటి వారి పై ఎస్మా చట్టాన్ని ఎలా ప్రయోగిస్తారని అరవింద బాబు నిలదీశారు. ఎస్మా చట్టాన్ని వెంటనే ఉపసంహరించు కోకపోతే కార్మికులతో కలిసి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.వైసిపి నాలుగేళ్ల పాలన అన్ని వ్యవస్థలను అణగదొక్కి, ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసి సాగిందని దుయ్యబట్టారు. వైసీపీ అరాచక పాలనకు సమాధి కట్టేందుకు అంగన్వాడీలు, డ్వాక్రా మహిళలు, రాబోయే రోజుల్లో వాలంటీర్లు, అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేస్తారని జోష్యం చెప్పారు. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ 880 కోట్లు ఎక్కడ ఉద్యోగుల సంక్షేమం కొరకు ఖర్చు పెట్టారు లెక్కలు చూపించాలని అరవింద బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీ అక్రమ కేసులు నిర్బంధాలకు భయపడే ఉద్యోగ సంఘాలు,ప్రజలు పాటు తిరుగుబాటు చేయలేదని మీద గౌరవంతో కాదన్నారు.ఈ ఆఖరి మూడు నెలల పాలన మీరు చేసిన పాపాలకు ఫలితం అనుభవించేలా అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేస్తారని వైసీపీ నేతలు హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీని నరసరావుపేట నియోజకవర్గంలో గోపిరెడ్డిని ప్రజల సహకారంతో డక్ అవుట్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు బొడ్డపాటి పెరయ్య,పులిమి రామిరెడ్డి,ఎస్సీ సెల్ నాయకులు చింతిరాల బాలు,గిద్దల వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, జయరావు మైనార్టీ నాయకులు మీరావాలి, మాబు పాల్గొన్నారు.

# చెకుముకి విజేతలు జవహర్ నవోదయ, వివేకా టెక్నో స్కూల్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ లో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు జరిగాయి..జిల్లా నుండి దాదాపు 40 టీములు పాల్గొన్నాయి. ఇందులో భాగంగా విద్యార్థులకు సైన్సు పట్ల ఆసక్తి కలిగించే పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన, మండలానికి ఒక ప్రభుత్వ,మరియు ఒక ప్రవేటు పాఠశాల టీములు ఈ జిల్లా స్థాయి పోటీలో పాల్గొన్నాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో చిలకలూరిపేట, జవహర్ నవోదయ విద్యార్థుల టీమ్ ప్రథమ, ఏపీమోడల్ స్కూల్ నూజండ్ల విద్యార్థులు ద్వితీయ, ఏపీ మోడల్ స్కూల్ వినుకండ విద్యార్థుల టీమ్ తృతీయ స్థానాలలో నిలిచారు. అలాగే ప్రవేటు పాఠశాలల విభాగంలో రెంటచింతల వివేకానంద టెక్నో స్కూల్ ప్రథమ, నరసరావు పేట అక్స్ ఫర్డ్ స్కూల్ ద్వితీయ, అక్షర స్కూల్, గురజాల త్రితీయ స్థానాలలో నిలిచాయి. ఫిబ్రవరి 10,11 తేదీలలో చిలకలూరిపేటలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి ప్రథమ స్థానాలలో నిలిచిన జవహర్ నవోదయ (మద్దిరాల) ప్రభుత్వ పాటశాలల నుండి, వివేకానంద టెక్నో స్కూల్( రెంటచింతల) ప్రవేటు పాఠశాలల నుండి ఎంపిక చేయటం జరిగింది. స్కూల్ డైరెక్టర్ సిహెచ్ ప్రభాకరరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ బెల్లంకొండ వీరాంజనేయులు, డా.పివి సుబ్బారావు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దార్ల బుజ్జిబాబు, జె వి.కె.ఎస్ ప్రసాద్, ట్రెజరర్ చలపతి రావు, జిల్లా యుత్ అద్యక్షులు రమేష్, జిల్లా సమత విభాగం అధ్యక్షురాలు అయేషా సుల్తానా, కె.శ్రీనివాసరెడ్డి, ప్రతాపరెడ్డి, దొప్పలపుడి రమేషబాలు సిహెచ్ సృజన. తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ వ్యూహంతో.. వైసీపీలో అంతర్మధనం..!!

**(మొదటి పేజీ తరువాయి)**

హామీలను ఇస్తుందని దుయ్యబడుతున్నప్పటికీ వాటిని పట్టించుకొకుండా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఇక రెండవది ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీని ఇచ్చింది. కాగా, చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ఐటి ఉద్యోగులు సైతం ఆందోళన సాగించారంటే చంద్రబాబుపై ఐటి వ్యవస్థ ఏ విధంగా సానుకూల దృక్పదం ఉందో అర్ధం చేసుకోవచ్చు. అదే విధంగా యువ నిధి పేరుతో నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ బృతి ఇస్తామని హామీ ఇచ్చింది. మూడవ హామీని పరిశీలిస్తే అన్నదాతకు ఏటి రూ.20 వేలు ఇస్తామని ప్రకటించింది. చంద్రబాబు ప్రకటించిన విధంగా ప్రజలు మర్చిపోకుండా నేతలు లైవ్‌లోనే ఉంచడంలో సక్సెస్ అయ్యారు.అయితే ఇప్పటికే వైసిపి ఏటా రూ.13500 ఇస్తుంది. దీనికి అధనంగా మరో రూ.6500 పెంచి 20 వేలు ఇస్తుంది.ఐదవ హామీని పరిశీలిస్తే...బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం..ఇదే ఎవరికీ అర్ధం కాని అంశంగా చెప్పుకుంటున్నారు. ప్రత్యేక రక్షణ చట్టం అంటే ఎస్సీల మాదిరిగా బీసీలపై దాడులు చేస్తే ప్రత్యేక రక్షణ చట్టమా..అనే విషయంలో తర్జన భర్జన పడుతున్నారు. ఈ విషయంలో బీసీలలో కూడా స్పష్టత రాకపోవడంతో వారు కూడా అయోమయంలో ఉన్నారు. దీనిపై కూడా ఇక నుంచి స్పష్ట నివ్వాలని టిడిపి భావిస్తోంది. వైసిపి బీసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని విమర్శలు చేస్తుందని టిడిపి ఆరోపిస్తుంది. బీసీల పేటెంటు హక్కు మాదేనిని చెబుతోన్న టిడిపి బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించింది టిడిపి అన్న విషయాన్ని బీసీలు మర్చి పోలేదన్నారు.

**హామీలపై జనబాహుళ్యంలో విస్తృతంగా చర్చ:**

టిడిపి హామీలపై జిల్లా వ్యాప్తంగా జనబాహుల్యంలో విసృతంగా చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకు తిరుగులేదని భావిస్తూ వచ్చిన వైసిపికి ఒక్క సారిగా దిమ్మతిరిగినట్లుగా టిడిపి భావిస్తోంది. అయితే ఈ హామీలన్నీ అధికారం చేజిక్కించుకోవడానికి చేయని హామీలను ఇస్తుందని వైసిపి కూడా అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ప్రచారానికి పూనుకుంది.ఏది ఏమైనా టిడిపి మ్యానిఫెస్టోపై వైసిపిలో అంతర్మధనం ఉన్నట్లు తెలుస్తోంది. లేక పోతే టిడిపిపై ఇన్ని విమర్శలు ఎందుకు చేస్తుంది అన్న ప్రశ్న కూడా తలుత్తుతోంది.

ఆపరేషన్ ఆకర్షుకు తెరతీసిన టిడిపి:

అభ్యర్ధుల ఎంపిక విషయంలోవైసిపి చేపడుతోన్న వ్యూహాత్మక చర్యలతో వైసిపిలో గందరగోళం నెలకొంటోంది.ఈ నేపథ్యంలో అనేక మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వైసిపిలో జరుగతోన్న పరిణామాలను తమకు అనుకూలంగా మార్చుకోవాలని టిడిపి భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అనేక మంది తమలో కలుపుకుంటున్న టిడిపి నేతలు ఇక నుంచి క్షేత్ర స్థాయిలో కూడా ఆలింగణం చేసుకోవాలని భావిస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకుండా అవసరమైతే వారికి పదవులు, తాయిలాల ఎర చూపాలని కూడా నిర్ణయించుకున్నట్లు సమాచారం అందుతోంది. నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయలుకు నరసరావుపేట టిక్కెట్ నిరాకరించిన నేపథ్యంలో ఎంపిని తమ వైపుకు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పల్నాడు జిల్లాలో మంచి పేరు సాధించిన కృష్ణదేవరాయలుకు పల్నాడు లోని ఏడు నియోజక వర్గాలలో అనునూయులు ఉన్నఆరు. ఒక వేళ కృష్ణదేవరాయలు టిడిపిలో చేరితే ఆయన నడిచే వారు కూడా అధికంగా ఉంటారు. అదే విధంగా ఆయనతో కలిసిఒ ఉంటే రాష్ట్ర ,జిల్లా, నియోజకరవర్గం స్థాయి నేతలు సైతం టిడిపిలో చేరే అవకాశం ఉంది.

## ఓణీల బహుకరణ వేడుకకు హాజరైన మర్రి రాజశేఖర్, మల్లెల రాజేష్‌నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

తిమ్మాపురం గ్రామానికి చెందిన మందా రాంబాబు కుమార్తె షారోనుమేరి ఓణీల బహుకరణ వేడుక ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, కృష్ణా, ఎన్టీఆర్ , గుంటూరు జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఇరువురు హాజరై చిన్నారి షారోనుమేరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోమైనార్టీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, నాయకులు పంగులూరి వెంగళరాయుడు, మర్దు, బొంతా రమణయ్య, బండారు జయ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేష్ కి మాతృవియోగం నివాళులు అర్పించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పసుమర్రు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు గోరంట్ల ఉమా మహేష్ గారి మాతృమూర్తి గోరంట్ల పార్వతి దేవి గారు పరమపదించారు. విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు వీరన్నపాలెం గ్రామంలో ఉంచిన పార్వతి దేవి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఉమా మహేష్, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. 15,16 వార్డుల కౌన్సిలర్లు జాలాది సుబ్బారావు, షేక్ మస్తాన్‌వలి పలువురు వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీనాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేద్దాం



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలోని ఎ-1 కన్వెన్షన్ హాల్ లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జనవరి 19వ తేదిన విజయవాడలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో లినరసరావుపేట గౌరవ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు పల్నాడు జిల్లా శాసన సభ్యులు, పరిశీలకులు, సమ్వయకర్తలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున పిడబ్ల్యుడి గ్రౌండ్స్ నందు 125 అడుగుల ఎత్తున డా.బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని 404 కోట్ల రూపాయలతో నిర్మించడం జరిగిందని తెలిపారు అదేవిధంగా ఈ నెల 19న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంచలంచెలుగా ఏదిగిన ఆణిముత్యం

**సహజంగా కష్టేఫలి అంటారు. కష్టాన్ని నమ్మినవాడు ఎప్పుడు నష్టపోడు అని అంటారు. ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలి అంటే దాచేపల్లిమండలం ఇరికేపల్లి గ్రామంలోని పత్రా రమేష్‌ను నిదర్శనం అన్నట్లు తన జీవనశైలి కనిపిస్తుంది.**

- **గ్రామ రెవిన్యూ ఆఫీసర్ పత్రా రమేష్**
- **మదర్ థెరిస్సా స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు.**
- **వచ్చిందాంట్లో కొంత భాగం సేవా కార్యక్రమాలకి**
- **వృద్ధులకు వితంతు మహిళలకు ట్రస్ట్ ద్వారా సహాయం అందిస్తాం**



దాచేపల్లి, మేజర్‌న్యూస్

రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబం నుండి కష్టాన్ని నమ్మి పూర్తిస్థాయిలో తన జీవన పోషణ నిమిత్తం చిన్న కార్మిక స్థాయి నుండి ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ ఒదుకుతూపది మందికి సహకరించే వ్యక్తిగా అనేకులకు ఆదర్శనీయం అయ్యాడు పత్రా రమేష్ తన ప్రయాణం కొనసాగిస్తుండగా మంచి పనుల నేపథ్యం కొరకు అనేకులకు తన చెయ్యి ఇచ్చే విధంగా ఉండాలని చిన్నచిన్న కాంట్రాక్టుల ను ప్రారంభించి పదిమందికి సహకరించ లేకపోతే ఈ జీవితం శూన్యం అని చెప్పిన శిరిడి సాయిబాబా సూక్తితో అనేకమంది ప్రజలకు ఆపద్బాంధవుడులా నేనున్నాను అనే భరోసా కల్పించే విధంగా తన జీవిత ప్రయాణాన్ని మలుచుకున్నాడు. గ్రామ నౌకరిగా సమాజంలో స్నేహితులతో స్నేహశీలిగా బంధువులతో బంధుమిత్రుడుగా అధికారులతో ఆప్యాయతగా తన జీవితాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకునే విధంగా మలుచుకొని ఈనాటి ప్రయాణానికి సిద్ధమై ఆ దేవుని ఆశీస్సులతో అధికారుల అండదండలతో ఇప్పుడు ప్రస్తుతం గ్రామ రెవెన్యూ ఆఫీసర్ గా పదోన్నత పొంది ఆపదలో బంధువుగా సేవలోప్రజలకు సైనికుడు లా తనదైన శైలిలో రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఒక ఉన్నత అధికారాన్ని పొంది ప్రతి ఒక్కరిని తనమనుషులుగాభావిస్తూ ముందుకు వెళ్ళటం ఒక గొప్పశుభ పరిణామం గాభావిస్తూఅలాగే అంబేద్కర్ ఆశయాలను బాబు జగ్జీవన్ రావు అడుగుజాడల్లో జాతిని నడిపిస్తూ మదర్ థెరీసాచేసిన సేవలను కొనియాడుతూ త్వరలోనే ప్రతి ఒక్కరికి సేవ చేయాలని ఆలోచనతోప్రతి ఒక్కరిని తనవాళ్లుగా భావిస్తూ ఒక స్వచ్ఛంద సేవా సంస్థగా ముందుకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని ఆ సంస్థ పేరు జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ అధ్యక్షులుగా జ్యోతి రమేష్ ను ట్రస్టు ద్వారా వితంతులకు అనాధలకు వృద్ధులకు సేవ చేయాలని మంచి ఆలోచన ఉన్న వ్యక్తి ఎంత ఒదిగిన అంత ఎదుగుతామన్న నిదర్శనం గల వ్యక్తి ఈరోజు ఒక ఆణిముత్యం లా మట్టిలో మాణిక్యం లాముందుకు వెళుతున్న మహా గొప్ప మనసున్న వ్యక్తి పత్రా రమేష్ ను నిదర్శనంగా తీసుకోవచ్చని చెప్పవచ్చు . ఒదిగిన చెట్టు ఎదుగుతుందని ఒక మహాకవి చెప్పినట్టుగా అలాగే పది మందికి సహాయం చేసే వ్యక్తిగా ఉండాలనితన చెయ్యి ఎప్పుడూ సహాయం చేసే చేయగా ఉండాలని పదిమందికి మార్గదర్శంగా తన జీవితం మలుచుకొని ఈరోజు ఒక గ్రామ రెవెన్యూ ఆఫీసర్ గా ఎదగటానికి ముఖ్య కారణం అయిన వారి తల్లిదండ్రులు అలాగే కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులుఅధికారులని ఈ సందర్భంగా ధన్యవాదాలుచెప్పడం జరిగింది. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఒదిగిన చెట్టు ఫలిస్తుందని నిదర్శనం పత్రారమేష్ అని జ్యోతి రమేష్ ట్రస్టు ద్వారా ఎంతో మందికి సేవ చేయాలని ఆలోచనతో త్వరలో అడుగులు వేస్తూ ఇప్పుడు పదిమందికి అన్నం పెట్టే సహాయకుడిగా ఒదిగిన ఆణిముత్యం ఎదిగిన పత్రా రమేష్ అని ఈ నిఘంటువు లోపూర్తిగా కనబడుతుంది.

# జగన్ మాకు పెద్ద కొడుకు అయ్యాడు





దాచేపల్లి, మేజర్‌న్యూస్

దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో వైయస్సార్ ఫెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా ఈ నెల నుండి ఇచ్చిన హామీలో పెన్షన్ను 3000 రూపాయలు చేస్తానని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేరుస్తూ 3000 రూపాయలు పెంచిన పెన్షన్ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దాచేపల్లి జడ్పిటిసి మూలగొండ్ల కృష్ణకుమారి ప్రకాష్ రెడ్డి ఎంపీపీ కటికం జయశ్రీ బ్రహ్మనాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా పెన్షన్ దారులు 3000 రూపాయలు చేయటం ఆనందంగా ఉందని జగన్మోహన్ రెడ్డి మా పెద్ద కొడుకులా మమ్మల్ని ఆదుకుంటున్నారని కన్న కొడుకులు కూడా తల్లిదండ్రులకు కూడు పెట్టకుండా వదిలేస్తున్న ఇటువంటి కాలంలో మాకు ఆసరాగా నిలిచి మమ్మల్ని ఆదుకుంటున్నారని అన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అటువంటి నాయకుడిని మళ్ళీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. గ్రామ సర్పంచ్ జంగా సురేష్ మాట్లాడుతూ గ్రామంలో వైఎస్ ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త పెన్షన్లు 400 వరకు ఇచ్చామని అలాగే రేషన్ కార్డులు కూడా 300 కార్డులు కొత్త ఇచ్చామని గతంలో రేషన్ కార్డు రావాలంటే జన్మభూమి కమిటీలు ఆమోదిస్తేనే అది ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో మొత్తంలో ఒక్కసారో రెండుసార్లు ఇచ్చేవారని సచివాలయాల వ్యవస్థ ద్వారా సేవలను గ్రామాల్లోకి తీసుకువచ్చారని వాలంటర్ వ్యవస్థ దేశానికి ఆదర్శమని ఇచ్చిన హామీలు ఇవనివి కూడా కొన్ని హామీలను జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగుల్ మీరాభి ఆదాం సాహెబ్ వాసం అచ్చయ్య వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: పిన్నెల్లి రామకృష్ణారెడ్డి





రెంటచింతల, మేజర్ న్యూస్

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రెంటచింతల లోని ఆదివారంస్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో పింఛన్ల మహెూత్సవం లో వైయస్సార్ పించన్ రూ.3 వేలు పెంచిన సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎవరి సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కిందన్నారు. హామీల అమలులో భాగంగా రూ.2 వేల పింఛన్ రూ.3 వేలకు పెంచినట్లు తెలిపారు. గతంలో కంటే ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తూ అవ్వా తాతల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిసేలా చేశారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు చేరువ చేయడంతో పాటు పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. మళ్లీ జగన్ సీఎం అయితేనే పేదలకు న్యాయం జరుగతుందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్ష నాయకులు చెప్పే బూటకపు హామీలు నమ్మి మోసపోకుండా మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మరోమారు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 7143 మంది లబ్ధికారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి , ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మాజీ మండల కన్వీనర్ పూజల రామయ్య, , భాస్కర్ రెడ్డి, కొమ్మారెడ్డి సతీష్ రెడ్డి , పులి ఓబుల్ రెడ్డి, పులి గంగిరెడ్డి, గానుగ పంట బ్రహ్మారెడ్డి, గానుగ పంట శ్రీనివాస్ రెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, మట్టారెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులుమద్దిరాలకృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కన్నీటిలో వైసిపి మునగటం ఖాయం

## ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం - జీవో 2ను ఉపసంహరించుకోవాలి
## రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జాని



దాచేపల్లి, మేజర్‌న్యూస్: అంగన్వాడి కన్నీటి సంద్రంలో వైసిపి మునగటం ఖాయమని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కలలపాటి జాని అన్నారు. ఆదివారం దాచేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె న్యాయమైనదని వారి డిమాండ్స్ ని వెంటనే అంగీకరించాలని కలలపాటి జాని అన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వాగ్దానం మేరకు అంగన్వాడి కోరికలను అమలుపరచాలన్నారు. తెలంగాణలో అంగన్వాడీలకు ఇచ్చే జీతం కంటే మీకు 1000 రూపాయలు అదనంగా ఇస్తానని ఆనాటి వాగ్దానాన్ని నేడు నెరవేర్చాలన్నారు. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ చేస్తున్న సమ్మెపై "ఎస్మా"ప్రయోగించడం, ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ పాలనకు, పెత్తందారి పోకడకు నిదర్శనం అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. అంగన్వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాలు పెంపమని, అటువంటప్పుడు సమ్మె చేస్తున్న కాలానికి తగ్గించటమేమిటని ప్రశ్నించారు. ఉన్న వ్యవస్థలను భరించ లేనప్పుడు విప్లవం పుడుతుందని, ప్రస్తుతం రాష్ట్రంలో ఇదే జరుగుతుందని, జీవోలతో అంగన్వాడీల పోరాటాన్ని అడ్డుకోలేరని, రాష్ట్ర ప్రభుత్వం జీవో2 ను ఉపహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. అంగన్వాడీల పోరాటానికి తమ పార్టీ సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తుందని, అంగన్వాడీల కన్నీటిలో ఈ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని, అంగన్వాడి ప్రతి కార్యకర్త అపర కా ళిగా మారి ఈ ప్రభుత్వాన్ని భస్మం చేయడం ఖాయమని హెచ్చరించారు. గత 26 రోజుల నుంచి అంగన్వాడీలు శాంతియుతంగా సమ్మె చేస్తూ ఉంటే వారిపై ఎస్మా చట్టాన్ని చట్ట పరిధిలోకి తెచ్చి సమ్మెను నిషేధించటం అప్రజా స్వామి కమనీ, సమస్యను పరిష్కరించాల్సింది పోయి, చీకటి చట్టాలను తెచ్చి ఆరు నెలలపాటు సమ్మెలు నిరసనలు నిషేధిస్తూ జీవో జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని, వెంటనే ఆ జీవోను వెనక్కి తీసుకోవాలని, వెంటనే వారి జీవితాన్ని పెంచాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు.

## పలుచోట్ల పెన్షన్లు పంపిణీ చేసిన ముడేల



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్ మండలంలోని చెన్నాయపాలెం, కామేపల్లి, వీరాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసినటువంటి వైయస్సార్ పెన్షన్ పెంపు పంపిణీ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల వెంకటేశ్వర రెడ్డి,ఎంపీపీ గారపాటి వెంకటేశ్వర రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముడేల మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తూ, గత ప్రభుత్వాలు లాగా కాకుండా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. పెన్షన్ 3000 రూపాయలకు పెన్షన్ అందుకు గాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు.

## గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన చైర్మన్ ఏసోబు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని గ్రంథాలయానికి గ్రూప్ వన్ గ్రూప్ టూ కు సంబంధించిన సుమారు 10 వేల రూపాయల విలువైన పుస్తకాలను మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు గ్రంథాలయ అధికారి ఫణిభూషణ్‌కు ఆదివారం గ్రంథాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఏసోబు మాట్లాడుతూ విద్యార్థులు అనేక కాంపిటీషన్స్ నిలబడి మంచి ఉన్నత స్థితికి వచ్చి మంచి ఉద్యోగం సంపాదించాలని, ఈ పుస్తకాలను వారు నిత్యం పఠణం చేయాలని తెలియజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోలిశెట్టి పుల్లారావు కన్వీనర్ గాదె కిరీటిరెడ్డి మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం చదువుకో అని సూక్తికి కట్టుబడి అనేక మంది విద్యార్థులు నేడు చదువు ఆవశ్యకతను తెలుసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సుభాని ప్రముఖ గాయకులు లాల్‌సాహెబ్, పాఠకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ చిన్న ఏసోబును ఘనంగా సన్మానించారు.

## జగన్ ప్రభుత్వ వైఫల్యాలే తెలుగుదేశం గెలుపుబాటలు: ప్రత్తిపాటి

### 9, 12 వార్డుల తెదేపా, జనసేన నాయకులతో ప్రత్తిపాటి తోట సమీక్ష



చిలకలూరిపేట మేజర్‌న్యూస్: జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు తోడు అతడి ప్రభుత్వ వైఫల్యాలే తెలుగుదేశం పార్టీ గెలుపు బాటలు కాబోతున్నాయ న్నారు. మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. సొంతచెల్లి చీకొట్టి వేరే పార్టీలో చేరినా, నమ్మి తన వెంట నడిచిన నాయకులంతా ఒక్కొక్కరే జారిపోతున్నా జగన్ ఇంకా ఏ మొహం పెట్టుకుని ప్రజల ముందు వస్తున్నారో అర్థం కావడం లేదన్నారు ప్రత్తిపాటి. వైకాపాలో మొదలైన తిరుగుబాట్లు, అసంతృప్తి జ్వాలల్లో ఆ పార్టీ పూర్తిగా కాలి బూడిద కావడ ఖాయమన్నారు. శనివారం చిలకలూరిపేట 9, 12 వార్డుల తెదేపా నాయకులతో సమీక్ష జరిపిన ప్రత్తిపాటి పట్టణంలో తెదేపాను బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికలకు ఇంకా ఎంతో వ్యవధి లేని తరుణంలో వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. తొలి విడత మేనిఫెస్టోలో భాగంగా చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాల్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మినీ మేనిఫెస్టో పథకాలపై ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్ విధిగా జరగాలన్నారు. కార్యకర్తల కృషికి అదొక గీటు రాయిగా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. రానున్న కురుక్షేత్ర సంగ్రామం లాంటి కీలక పోరాటం కావడంతో ప్రతి ఓటు కీలకమని, పొరపాటు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకే ఫోటోలతో కూడిన ఓటర్ల జాబితా విడుదల కానున్న 22వ తేదీ వరకు ఓటర్ల పరిశీలనపై ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, జాబితాపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెంచుకాలనీ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటన



విజయపురిసౌత్ మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ మాచర్ల మండలం చెంచుకాలనీ,పెద్ద అనుపు చెంచుకాలనీ ,బ్రహ్మానందం పురం తండా గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరి సరిగా ఓటు హక్కును విని యోగించుకోవాలని చెప్పారు. గ్రామాల్లో చెంచులకు అందుతున్న మౌళిక సదుపాయలను తెలుసుకున్నారు. స్థానికులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా వెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జీవి రమణా కాంత్ రెడ్డి,మాచర్ల తహసీల్దార్ హుస్సేన్,డీఎల్ డీఓ గబ్బానాయక్,ఎంపీడీవో సరోజినీ దేవి,జడ్పీటీసీ మల్లు స్వామి,నాగులవరం వీఆర్ఓ అంజి పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ పట్టణంలో మున్సిపల్ కార్మికులు తలపెట్టిన సమ్మె ఆదివారానికి 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ కార్మికులతో చర్చల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ తీరేవరకు సమ్మె యదావదంగా కొనసాగుతుందన్నారు. దీనిలో భాగంగా సోమవారం కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసుల వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్మికులందరూ సోమవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్దకు రావాలని అక్కడి నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ముట్టడి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ నిరసనలో మున్సిపల్ కార్మికులు, సిఐ టియూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం హాస్యాస్పదం:కటికం అంకారావు



గురజాల, మేజర్‌న్యూస్: మూడు నెలల్లో దిగిపోయే జగన్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీ లపై ఆరు నెలలు ఎస్మా చట్టాన్ని ప్రయోగించటం హాస్యాస్పదంగా ఉందని గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కటికం అంకారావు అన్నారు.

జగన్ రెడ్డి అహంకారానికి అంగన్వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో చివరికి అంగన్వాడీలే విజయం సాధిస్తారన్నారు. అంతేకాకుండా జీఓ నెంబర్ 2 తో అంగన్వాడీలను ప్రభుత్వ అత్యవసర సేవల్లోకి తీసుకురావడం దుర్మారమైన చర్య అని ఆయన మండిపడ్డారు. గౌరవవేతనం తీసుకునేవారు ప్రభుత్వ ఉద్యోగుల కిందకి ఎలా వస్తారంటు ఆయన ప్రశ్నించారు. 27 రోజులు తరువాత అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులని ముఖ్యమంత్రికి గుర్తు వచ్చిందా?అని ఆయన ఏద్దేవా చేశారు.

ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపీని గద్దె దించటానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. జనసేన టిడిపి సంయుక్త ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. జనసేన టిడిపి ప్రభుత్వం స్థాపించగానే అంగన్వాడీలకు అండగా ఉంటామని ఆయన తెలియజేసారు.

కరెంట్ అఫైర్స్

# స్పోర్ట్స్ రౌండప్-2023



**ఆసియా క్రీడల్లో మనవాళ్లు పతకాల సెంచరీ కొట్టారు. అథ్లెటిక్స్ సహా అన్నీ క్రీడల్లో సత్తాచాటి మొత్తం 107 పతకాలు,పారా గేమ్స్‌లో 111 పతకాలు కైవసం చేసుకున్నారు. నీరజ్ చోప్రా పసిడిపతకాలతో, ప్రజ్ఞా నంద చెస్‌లో ప్రకంపనలు సృష్టించారు. ప్రతిష్ఠాత్మక ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో లీగ్ దశలో ప్రత్యర్థు లందరినీ చిత్తుచేసి, సెమీఫైనల్లోనూ అద్వితీయ విజయం సాధించినా, ఆస్ట్రేలియాతో జరిగిన తుదిపోరులో పరాజయం పాలై టీమ్ఇండియా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లోనూ భారత జట్టు ఆస్ట్రేలియా చేతిలోనే ఓడింది. బాడ్మెంటెన్ పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జంట ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్ కైవసం చేసుకుంది.**

- ప్రతిష్ఠాత్మక బాక్సింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లు నాలుగు స్వర్ణాలతోకొత్త చరిత్ర లిఖించారు. నీతూ గంగాస్, స్వీటీ బూర, నిఖత్ జరీన్, లవ్లీనా బొర్గోహై పసిడి పతకాలను సాధించారు. 50కిలోల తుది పోరులో తెలంగాణ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ 5-0తో న్యుయెన్ తీతమ్ (వియత్నాం)పై అద్భుత విజయం సాధించి వరుసగా రెండో ఏడాది ప్రపంచ చాంపియన్‌గా అవతరించింది.లవ్లీనా బొర్గోహై 5-2 తేడాతో కైట్లిన్ పార్కర్(ఆస్ట్రేలియా)పై విజయం సాధించింది. బరిలోకి దిగిన తొలిసారే నీతు స్వర్ణ పతకం సాధించింది, తొమ్మిదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత స్వీటీ తన పసిడి కలను సాకారం చేసుకుంది.








- పాకిస్థాన్‌తో జరిగిన మూడు వన్డేల క్రికెట్ సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1 తేడాతో గెలుచుకుంది.
- 2022 సంత్సరానికి గానూ పురుషుల టీ20 జట్టును ఐసీసీ ప్రకటించింది. భారత జట్టు నుంచి అత్యధికంగా ముగ్గురు క్రికెటర్లు విరాట్ కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా ఐసీసీ టీ20 జట్టుకు ఎంపికయ్యారు. ఈ టీమ్‌కు జోస్ బట్లర్‌ను కెప్టెన్, వికెట్ కీపర్‌గా ఐసీసీ ఎంపిక చేసింది.
- భారతజట్టు నుంచి నలుగురు క్రికెటర్లు స్మృతి మంధాన, రీచా ఘోష్, దీప్తి శర్మ, రేణుకా సింగ్ఠాకూర్‌లు ఐసీసీ టీ20 జట్టుకు ఎంపికయ్యారు.ఈ టీమ్‌కు న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీడెవినేను కెప్టెన్‌గా, రీచా ఘోష్‌ను వికెట్ కీపర్‌గా ఐసీసీ ఎంపిక చేసింది.
- స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ పురుషుల 'టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్' అవార్డుకు ఎంపికయ్యాడు. భారత మహిళ పేస్ బౌలర్ రేణుకా సింగ్ ఐసీసీ 'ఎమర్జింగ్ ఉమెన్ క్రికెట్ ఆఫ్ ద ఇయర్' అవార్డు సొంతం చేసుకుంది. మహిళల టీ 20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు ఆస్ట్రేలియాకు చెందిన తహీల మెక్‌గ్రాత్‌ను వరించింది. సూర్య కుమార్ యాదవ్ గత సంవత్సరం టీ20లలో 187.43 స్ట్రయిక్ రేట్‌తో 1164 రన్స్ సాధించి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.టీ20 క్రికెట్ చరిత్రలో ఒక సంవత్సరం అత్యధిక సిక్సర్లు (68)కొట్టిన బ్యాటర్‌గా మరో రికార్డూ నెలకొల్పాడు.
- ఆస్ట్రేలియా ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌ను అరీనా సబలెంకా గెలుచుకున్నారు. బెలా రస్‌కు చెందిన సబలెంకా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా తటస్థ క్రీడాకారిణిగా ఈపోటీలో పాల్గొన్నారు.
- ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్ పురుషుల సింగిల్స్‌ను 'జకోవిచ్' గెలుచుకున్నాడు.
- పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో క్లబ్స్ తరఫున 500 గోల్స్ చేశాడు.
- ఆస్ట్రేలియా టీ20 అత్యుత్తమ ఆటగాడు, జట్టు కెప్టెన్ అరోన్ ఫించ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.
- యర్రాజి జ్యోతి ఆసియా ఇండోర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో రజతపతకం సాధించింది.
- ఆస్ట్రేలియాపై రెండో టెస్టులో టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా రెండో ఇన్నింగ్స్ లో ఏడు వికెట్లతో ఈఫార్మాట్‌లో రెండోసారి పది వికెట్ల ఫీట్ సాధించాడు. ఈ టెస్టులో జడేజా ఒకే ఇన్నింగ్స్‌లో ఐదుగురు బ్యాటర్లను బౌల్డ్ చేసి భారత లెజెండరీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే తర్వాత ఈ ఫీట్ సాధించిన రెండో స్పిన్నర్‌గా నిలిచాడు.
- టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో 25 వేల పరుగులు పూర్తి చేశాడు.
- ఆసియా మిక్స్‌డ్ బాడ్మింటన్ టోర్నీ సెమీస్ లో భారతదేశం చైనా చేతిలో 2-3 తో ఓడిపోయింది. దీంతో భారత్‌కు కాంస్యం లభించింది.
- లెజెండరీ ఫుట్‌బాలర్ లియోనల్ మెస్సీ 2022 ఫిఫా బెస్ట్ మెన్స్ ప్లేయర్ అవార్డు అందుకున్నాడు. అతను ఈ అవార్డు గెలవడం ఇది రెండోసారి.
- వెల్లింగ్‌టన్ టెస్టులో న్యూజిలాండ్ జట్టు ఒక్క పరుగు తేడాతో ఇంగ్లండ్‌పై గెలుపొందింది.
- దుబాయ్ వేదికగా జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ ఉయ్యాల మోహన హర్ష రజత పతకంసాధించాడు.
- టీ20 క్రికెట్‌లో స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇస్లే ఆఫ్ మ్యాన్ జట్టు పది పరుగులకే ఆలౌట్ అయింది
- వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0తో క్లీన్‌స్వీప్ చేసింది.
- టాప్ సీడ్ బ్రెండా ఫ్రువిర్తోవా ఐటీఎఫ్ ఓపెన్ మహిళల టెన్నిస్ టైటిల్ గెలుచుకుంది
- బంగ్లా పర్యటనలో భాగంగా మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 0-3తో ఘోర పరాజయం పాలయింది.
- శ్రీలంకతో జరిగిన మూడో వన్డే క్రికెట్ మ్యాచ్‌లో భారత జట్టు 317పరుగుల తేడాతో గెలిచింది. వన్డే క్రికెట్ చరిత్రలో పరు గుల తేడా పరంగా ఇదే అత్యంత భారీ విజయం. ఈ విజ యంతో ఇండియా శ్రీలంకను మూడు వన్డేల సిరీస్‌లో 3-0 తేడాతో గెలిచింది. ప్లేయర్‌ఆఫ్ దిసిరీస్‌గా విరాట్ కోహ్లీ నిలిచారు.
- హైదరాబాద్‌లో జరిగిన వన్డే క్రికెట్ పోటీలో భారత ఓపెనర్ శుభమన్ గిల్ డబుల్ సెంచరీ సాధి ంచి అత్యంత చిన్న వయసులో డబుల్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. వన్డేల్లో ద్విశ తకం సాధించిన ఐదో భారత బ్యాట్స్‌మన్ గిల్. రోహిత్‌శర్మ ఈ ఫార్మాట్‌లో మూడుడబుల్ సెంచరీలు చేశాడు. ఇదే మ్యాచ్‌లో వన్డేల్లో అతి తక్కువ ఇన్నింగ్స్‌లో వెయ్యి పరుగులు తీసిన భారత బ్యాటర్‌గా కూడా రికార్డు సృష్టించాడు.
- భారతస్టార్ స్ప్రింటర్ ద్యుతిచంద్ డోపింగ్ పరీక్షలో విఫలమవ్వడంతో ఆమెపై తాత్కాలిక నిషేధం విధించారు.
- టీమిండియా ఓపెనర్ శుభమన్ గిల్ న్యూజిలాండ్‌తో ఇండోర్‌లో సెంచరీ సాధించి.. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా నాలుగు శతకాలు చేసిన ఇండియన్ క్రికెటర్‌గా రికార్డు సృష్టించారు.
- న్యూజిలాండ్‌తో జరిగిన చివరివన్డేలో విజయం సాధించిన భారత్‌నంబర్‌వన్ జట్టుగా అవతరించింది.
- ప్రపంచకప్ హాకీ టోర్నీలో భారతదేశం దక్షిణాఫ్రికాపై గెలిచి 9వ స్థానంలో నిలిచింది. జర్మనీ ప్రపంచ విజేతగా నిలిచింది
- ఇండియా తరఫున మూడు ఫార్మాట్లలో శతకం చేసిన ఐదో ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ నిలిచాడు. ఇంతకు ముందు సురేశ్ రైనా, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ ఈ రికార్డు సాధించారు. వీళ్లు టెస్టులు, వన్డేలు, టీ20ల్లో శతకాలు చేశారు.
- మూడో టీ20లో భారత్ ఘన విజయం సాధించి న్యూజిలాండ్‌పై 2-1తో సిరీస్ గెలిచింది.
- భారత జట్టు అండర్-19, టి-20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది.ఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి ఈ ఘనత సాధించింది.
- ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో భారత షాట్‌పుటర్ తజిందర్‌పాల్‌సింగ్ తూర్ స్వర్ణం సాధించాడు
- జాగ్రెబ్ ఓపెన్ ర్యాంకింగ్స్ రెజ్లింగ్ టోర్నీలో గ్రీకో రోమన్ 67 కేజీల కేటగిరీలో భారత యువ రెజ్లర్ అషు కాంస్య పతకం సాధించాడు.
- బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్టుల్లో భారత్ 6 వికెట్ల తేడాతో ఆసీస్‌పై గెలుపొందింది.
- ప్రతిష్ఠాత్మక రంజీ ట్రోఫీ - 2023 టైటిల్‌ను రెండోసారి సౌరాష్ట్ర సొంతం చేసుకుంది.
- భారత టెన్నీస్ స్టార్ సానియా మీర్జా రిటైర్మెంట్ ప్రకటించింది.
- ఐసీసీమహిళలటీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన ఫైనల్‌లో విజయం సాధించి ఆస్ట్రేలియా ఆరోసారి ట్రోఫీని సొంతం చేసుకుంది.
- భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరాడు.
- జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో గాయత్రి గోపీచంద్-త్రిసా జాలీ జోడీ మహిళల డబుల్స్ టైటిల్ కైవసం చేసుకుంది.
- భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కు 17 వేల పరుగుల క్లబ్‌లో చోటు లభించింది.
- భారత పురుషుల హాకీ జట్టు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో నాలుగోర్యాంక్‌కు చేరుకుంది.
- బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఇండియా దక్కించుకున్నది. ఆస్ట్రేలియాపై 2-1తేడాతో ఇండియా విజయం సాధించింది.
- ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ఇండియాపై 2-1తో వన్డే సిరీస్ కైవసం చేసుకుంది. జంపాకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్',మార్ష్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' దక్కాయి. సూర్యకుమార్ హ్యాట్రిక్ డకౌట్‌తో చెత్త రికార్డును నెలకొల్పాడు.
- కాంగ్రెస్ నేత, మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ పాటియాలా జైలు నుంచి విడుదలయ్యారు.
- ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-1 టోర్నీలో భారత యువ ఆర్చర్ వెన్నెం జ్యోతి సురేఖ పసిడి పతకాలు సాధించింది. వేర్వేరు విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ రెండు స్వర్ణ పతకాలు సొంతం చేసుకుంది. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ ఫైనల్లో జ్యోతి 149-146 తేడాతో సారా లోపెజ్ (కొలంబియా)పై విజయం సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మరో పసిడి పతకం సాధించింది.
- వన్డే అరంగేట్ర మ్యాచ్‌లో వెస్టిండీస్ బ్యాటర్ అలిక్ అథనేజ్ గతంలో భారత బ్యాటర్ కృనాల్ పాండ్యా పేరిట ఉన్న రికార్డును సమం చేశాడు. వన్డే అరంగేట్ర మ్యాచ్‌లో కేవలం 24 బంతుల్లోనే ఆ ఇద్దరూ హాఫ్ సెంచరీలు నమోదు చేశారు.
- సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ టెన్నిస్ చరిత్రలో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిళ్లుగెలిచిన తొలి ఆటగాడిగా రికార్డు సాధించాడు. వరల్డ్ నంబర్ 3 జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ చాంపియన్‌గా అవతరించాడు. దాంతో, 23వ గ్రాండ్‌స్లామ్ ట్రోఫీని సాధించి గతంలో రఫెల్ నాదల్ 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల రికార్డు బ్రేక్ చేశాడు.
- ప్రపంచ నంబర్‌వన్ ఇగా స్వియాటెక్ ఫ్రెంచ్ ఓపెన్ మహిళల గ్రాండ్‌స్లామ్ టైటిల్ కైవసం చేసుకుంది.
- ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానంలో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో ఆస్ట్రేలియా 209 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది.ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో గెలిచిన ఆస్ట్రేలియాకు టెస్టు గదతో పాటు రూ. 13 కోట్లు (1.6 మిలియన్ డాలర్లు), రన్నరప్‌గా నిలిచిన భారత జట్టుకు రూ. 6.5కోట్లు(8 లక్షల డాలర్లు) బహుమతిగా లభించాయి.
- కెన్యాకు చెందిన ఫెయిత్ కిప్యేగన్ 5వేల మీటర్ల పరుగులో ప్రపంచ రికార్డు నెలకొల్పింది.
- ఆసియాకప్ స్టేజ్ 3 ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత్ అయిదో స్థానంలో నిలిచింది. ఈ పోటీలలో భారత జట్టు ఆరు రజతాలు, ఒక కాంస్యం సాధించింది.
- జింబాబ్వేలో జరిగిన ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో స్కాట్లాండ్ చేతిలోఓడి వెస్టిండీస్ 2023 వన్డే ప్రపంచ కప్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. తొలిసారిగా వెస్టిండీస్‌లేకుండా ఈటోర్నీ జరగనుంది.
- రెడ్‌బుల్ రేసర్ మ్యాక్స్ వెర్‌స్టాపెన్ ఆస్ట్రేలియా గ్రాండ్‌ప్రి టైటిల్ గెలుచుకున్నాడు.
- ఇండియన్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఏడోసారి 2వేల పరుగులు స్కోర్ చేశాడు.

## టెన్నిస్ -2023

| | పురుషులు | | మహిళలు | |
|---|---|---|---|---|
| | విన్నర్ | రన్నర్ | విన్నర్ | రన్నర్ |
| ఆస్ట్రేలియన్ ఓపెన్ | నోవాక్ జకోవిక్ (సెర్బియా) | స్టిఫానోస్ సిస్టిఫాస్ | సబలెంక | ఎలెన రైబాకిన |
| ఫ్రెంచ్ ఓపెన్ | నోవాక్ జకోవిక్ | కాస్పర్ రుడ్ | ఇగా స్వియాటెక్ | ఓన్స్ జబర్ |
| వింబుల్డన్ | కార్లోస్ అల్కరాజ్ | నోవాక్ జకోవిక్ | మార్కెటా ఒండ్రుసోవ | ఓన్స్ జబర్ |
| యుఎస్ ఓపెన్ | నోవాక్ జకోవిక్ (సెర్బియా) | మెద్వదేవ్ | కోకో గాఫ్ | సబలెంక |

SI of POLICE Previous Paper

# MENTAL ABILITY



## Statements & Conclusions

క్రింది ప్రశ్నకు సూచనలు : ప్రవచనం 1తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (1) అనీ, ప్రవచనం (2)తో మాత్రమే ప్రశ్నకు జవాబివ్వ గలిగితే (2) అనీ, ప్రవచనం 1,2లను కలిపి మాత్రమే ప్రశ్నకు జవాబివ్వగలిగితే (3) అనీ, ప్రవ చనం 1,2లు రెండింటినీ తీసుకున్నా ఇంకొంత అదనపు సమాచారం లేకుండా ప్రశ్నకు జవాబివ్వ లేకపోతే (4) అనీ మీ సమాధానం ఇవ్వండి.

**1.సోమవారం నాడు ఎన్ని బహుమతి పెట్టెలు అమ్ముడు పోయినాయి?**

1.అంతకు క్రిందటి రోజు, అనగా ఆదివారం అమ్మిన పెట్టెల కంటే 10% అధికముగా అమ్ముడు పోయినాయి.

2.షాపునకు వచ్చే ప్రతి మూడవ సందర్శకుడు పెట్టెను కొన్నాడు. మరియు ఆదివారము రోజు 1500 మంది సందర్శకులు ఉన్నారు.

**క్రింది 2 ప్రశ్నలకు(2,3) సూచనలు :** ప్రశ్నలలో ఒక్కొక్కదానికి ప్రవచనము/స్టేట్మెంట్, దానితో పాటు రెండు పర్యవసానములు /కంక్లూజన్స్ ఇవ్వబడినవి. పరిహారము -1 మాత్రమే అనుసరించబడెను (1), పరిహారము-2 మాత్రమే అనుసరించబడినపుడు (2), పరిహారము1 లేదా 2 అనుసరించినపుడు (3), పరిహారము 1 గాని, 2 గానీ అనుసరించినపుడు (4) జవాబు ఇవ్వవలెను.

**2. ప్రవచనము : జేడ్ మొక్క దట్టమైన ఆకులను కలిగి ఉండి స్వల్పమైన నీటి ఆవశ్యకత కలిగినది.**

పర్యవసానములు:

1.దట్టమైన ఆకులు గల అన్ని మొక్కలకు స్వల్పమైన నీరు చాలును.

2.నీరు సమృద్ధిగా దొరకని ప్రాంతములలో జేడ్ మొక్కలు పెంచదును.

**3. ప్రవచనము : వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ఒక్క చిత్రము కూడా పాడుచేయకుండా షాట్ తీయగల శ్రేష్ఠమైన నవీన నమూనాలు గల కెమేరాలను తయారుచేయగల ఉన్నతసంస్థ కంపెనీ X.**

1. కెమెరా పరిశ్రమలో X కంపెనీ తప్ప ఏ కంపెనీకి మంచిపేరులేదు.

2. ఎవరైనా కెమెరా X తో హితమైన షాట్లను తీయగలరు.

## Statements & Corse of Action

సూచనలు : ప్రతి ప్రశ్నలోనూ ఒక ప్రవచనము దాని వెంట 1,2,3గా గుర్తించిన మూడు కార్యాచరణలను ఇచ్చారు. కార్యాచరణ అంటే ఒక సమస్య సాధనకు, నిర్దిష్ట పంథాకు అనుగుణంగా తీసుకునే పరిపాలనా నిర్ణయం లాంటివి కావచ్చు. ప్రవచనంలో ఇచ్చిన సమాచారమంతా నిజమనుకొంటూ ఇచ్చిన మూడు కార్యాచరణలలో తార్కికంగా దేనిని అనుసరించాలో మీరు నిర్ణయించాలి.

**4. ప్రవచనం : సంతానం లేని అనేక వందల మంది దంపతులు పిల్లలను దత్తత తీసుకుంటానికి ఎదురు చూస్తుంటే, కొన్ని సంస్థలు అధిక మొత్తం ఆశించి పిల్లలను విదేశీయులకు అమ్ముతున్నాయి. సంఘం లోని పేదవారి వద్ద నుండి ఈ సంస్థలు పిల్లలను కొనుగోలు చేస్తున్నాయి.**

కార్యాచరణలు :

1. ఈ విషయాన్ని గమనించడానికి ఒక సంఘాన్ని నియమించాలి.

2.అన్ని నర్సింగ్ హోంలలోనూ, ఆసుపత్రులలోనూ జనన, మరణాలను ఖచ్చితంగా నమోదు చేయాలనే ఒక చట్టాన్ని తెస్తూ, అనాథ శిశువులను నిర్దిష్ట శరణాలయాలకు పంపాలని నిర్ణయించాలి.

3. విదేశీయులచే దత్తత పూర్తిగా నిషేధించాలి.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,3మాత్రమే 4. 1,2,3

**5. రక్షణ దళాల ఖచ్చిత నిఘా ద్వారా రాత్రి నేరాలు తగ్గించకలిగినా పట్టపగలు దోపిడీలు, గొలుసు దొంగతనాలు వగైరాలు ఎక్కువ అవుతున్నాయి.**

1. రాత్రిళ్ళులో రక్షకదళాల నిఘాను నిలుపుదల చేయాలి.

2.పట్టపగలు దోపిడీలు, గొలుసు దొంగతనాలు చేసే నేరస్థులను చంపే అధికారం రక్షకదళానికి ఇవ్వాలి.

3.పగటివేళ నేరాలు ఉపేక్షించకుండా ఉండేట్టు రక్ష క దళాలు వ్యూహాల రచన చేయాలని ఆదేశించాలి.

1. 1,2 2. 3 మాత్రమే
3. 1మాత్రమే 4. 2,3

**6. బ్యాంకు ఉద్యోగులు మళ్ళీ సమ్మెచేయాలని నిర్ణయించారు.**

1. ఉద్యోగుల డిమాండ్లను అంగీకరించాలి.

2. సమ్మె పై వెళ్ళే ఉద్యోగులను తొలగించాలి.

3. ఉద్యోగుల డిమాండ్లను సామరస్య పూర్వకంగా పరిగణించాలి.

1. 1 లేదా 2 2. 1 లేదా 3
3. 2 లేదా 3 4. 3 మాత్రమే.

**7. సిలబస్లో లేని చాలా ప్రశ్నలు పరీక్షల్లో వచ్చాయని విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు.**

1. ఈ విషయాన్ని అధ్యయనం చేయడానికి ఒక కమిటీని నియమించడం

2. పరీక్షను రద్దు చేయడం

3. కమిటీ సూచిస్తే తిరిగి పరీక్ష నిర్వహించడం.

1. 1 2. 2 3. 1 మరియు 2 4. 1 మరియు 3

**8. పాఠశాల క్యాంటిన్లోని ఆహారం తిని గత ఆరునెలల కాలంలో వరుసగా నాలుగుసార్లు ఆ పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారు.**

1. పాఠశాల యాజమాన్యం ఆ క్యాంటిన్ కాంట్రాక్టు రద్దు చేసి నష్టపరిహారం కోరాలి.

2. క్యాంటిన్లోని ఆహారపదార్థాలు తినవద్దని పాఠశాల విద్యార్థులందరికీ సలహా ఇవ్వాలి.

3. క్యాంటిన్ యజమానిని అతని నిర్లక్ష్యం కారణంగా అరెస్టు చేయాలి.

1. 2 మాత్రమే 2. 3 మాత్రమే
3. 1, 2 మాత్రమే 4. 2,3 మాత్రమే

**9. మధ్యాహ్న భోజన పథకాన్ని విరమించుకొన్న తర్వాత మున్సిపల్ పాఠశాలల్లో చదువు మానేసిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.**

1. మధ్యాహ్న భోజన పథక విరమణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

2. కొన్ని మునిసిపల్ పాఠశాలలను ప్రభుత్వం మూసివేయాలి.

3. విద్యార్థులు చదువు మానేయటానికి గల కారణాలను ప్రభుత్వం పరిశీలించాలి.

1. 2 మాత్రమే 2. 1 మాత్రమే
3. 1,3 మాత్రమే 4. 2,3 మాత్రమే

**10-13 సూచనలు :** ప్రతి ప్రశ్నలోనూ ఒక ప్రవచనమూ, దానివెంట ఎ,బిలతో గుర్తించిన రెండు కార్యాచరణ లను ప్రతిపాదించారు. తద్వారా నాణ్యత పెరగాలని, మీరు జాగ్రత్తగా ప్రవచనాన్ని చదివి జవాబును కింది విధంగా ఇవ్వాలి.

1) కార్యాచరణ ఎ మాత్రమే అనుసరించాలంటే
2) కార్యాచరణ బి మాత్రమే అనుసరించాలంటే
3) కార్యాచరణ ఎ లేదా బి అనుసరించాలంటే
4) కార్యాచరణలు ఎ, బి రెండూ అనుసరించాలంటే
5) కార్యాచరణ ఎ కాని బి కాని అనుసరించ కూడదనుకుంటే

**10. ప్రవచనం : వాయుకాలుష్య పెరుగుదల వల్ల నగరాల్లో నివసిస్తున్న ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.**

కార్యాచరణ :

ఎ. అన్ని కర్మాగారాలను నగర శివార్లలోకి తరలించాలి.

బి. అన్ని రవాణా వాహనాలతో నడిచేటట్లు రవాణా అధికారులు చర్యలు చేపట్టాలి.

1. 1 2. 2 3. 3 4. 4

**11. ప్రవచనం : దేశం మంచి ఆర్థిక పురోగతి సాధించినా, గ్రామీణ ప్రాంతాల్లో సరియైన పోషణకు దూరంగా గణనీయ సంఖ్యలో పిల్లలుండటం గమనించారు.**

కార్యాచరణ :

ఎ. ప్రభుత్వం ఆస్తిపన్ను / ఆదాయం పన్ను పెంచి, తద్వారా వచ్చే డబ్బును అణగారిన తరగతి ప్రజల ఉద్ధరణకు ఉపయోగించాలి.

బి. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో ఉచిత భోజన పథకం ప్రవేశపెట్టడం, ప్రాథమిక విద్యను నిర్బంధం చేసేలాంటి పథకాలను తీసుకురావాలి.

1. 5 2. 4 3. 3 4. 2

**12. ప్రవచనం : ఒక విశ్వవిద్యాలయ గ్రంథాలయాధికారి గ్రంథాలయం లోని పుస్తకాల చోరీ పెరిగిందని నివేదించాడు.**

కార్యాచరణలు :

ఎ. అలాంటి సంఘటనలు జరగకుండా మరింత ఖచ్చిత నిఘా ఏర్పాట్లను చేపట్టాలి.

బి. పోయిన పుస్తకాల స్థానంలో కొత్తవాటిని పొందటానికి అందరు విద్యార్థుల నుండి ఎక్కువగా జరిమానా విధించి వసూలు చేయాలి.

1. 3 2. 2 3. 1 4. 5

**13. ప్రవచనం : ఒక నగర పాఠశాలలో విద్యుద్ఘాతానికి భయపడి జరిగిన త్రొక్కిసలాటలో కనీసం ఐదుగురు విద్యార్థులు మృతి పొందారు.**

కార్యాచరణలు :

ఎ. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ను వెంటనే అరెస్టు చేయాలి.

బి. ఆ పాఠశాలను శాశ్వతంగా మూసివేయాలని ప్రభుత్వం వెంటనే ఆదేశించాలి.

1. 1 2. 2 3. 3 4. 4

**సూచనలు (ప్రశ్నలు 14 నుండి 18 వరకు)**

క్రింది ఇచ్చిన ప్రతి ప్రశ్నలోనూ ఒక ప్రవచనము రెండు వాదనలు ఇవ్వబడ్డాయి. ఇచ్చిన రెండు వాదనలలో ఏది/ ఏవి బలమైన లేదా బలహీన వాదనలో నిర్ణయించి క్రింది విధంగా సమాధానాలు రాయండి.

1. మొదటి వాదన మాత్రమే బలమైనది.
2. రెండవ వాదన మాత్రమే బలమైనది.
3. మొదటి లేదా రెండవ వాదనలు బలమైనవి
4. మొదటి, రెండవ వాదనలు బలమైనవి కావు.

**14. ప్రవచనం : భారతదేశంలో రాజకీయ పార్టీలను నిషేధించాలా?**

వాదనలు :

1.అవును, రాజకీయ నాయకులకు ఒక గుణపాఠం చెప్పాలి.

2.కాదు. దానివలన ప్రజాస్వామ్యం అంతం అవుతుంది.

**15. ప్రవచనం : భారతదేశం ఫ్యాషన్తో కూడిన దుస్తులను నిషేధించాలా?**

వాదనలు :

1. అవును, ఫ్యాషన్లు తరచుగా మారటం వల్ల వస్త్ర వినియోగం పెరుగుతుంది.

2. కాదు. ఫ్యాషన్తో కూడిన దుస్తులు ఒక వ్యక్తి యొక్క వ్యక్తిగత అభిరుచి మరియు అది వారి ప్రాథమిక హక్కు

**16. ప్రవచనం: భారతదేశంలోని విలాసవంతమైన హోటళ్ళను నిషేధించాలా?**

వాదనలు :

1. అవును. అంతర్జాతీయ తీవ్రవాదులు అక్కడనుండే వారి కార్యకలాపాలు నిర్వహిస్తారు.

2. కాదు. ఐశ్వర్యవంతులైన విదేశీ పర్యాటకులకు ఉండటానికి స్థలం ఉండదు.

**17. ప్రవచనం :**

**భారతదేశంలోని అన్ని మౌలిక వసతుల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రయివేటు రంగానికి అప్పగించాలా?**

వాదనలు :

1. కాదు. ప్రయివేటు రంగ సంస్థలకు అలాంటి ప్రాజెక్టులు నిర్వహించే సన్నద్ధత లేదు.

2. అవును. అభివృద్ధి చెందిన దేశాల్లో అలాంటి ప్రాజెక్టులు ప్రయివేటు రంగమే నిర్వహిస్తుంది.

**18. ప్రవచనం**

**ముంబైలో కొత్త భారీ పరిశ్రమలు ప్రారంభించాలా?**

వాదనలు :

1. అవును. అవి ఉద్యోగావకాశాలను కల్పిస్తాయి.

2.కాదు.అవినగర కాలుష్యాన్ని ఇంకా పెంచుతాయి.

**సూచనలు(19-22): ఈ క్రింది ప్రశ్నలలో (ఎ) మరియు (బి)లు రెండు ప్రవచనములు. వాటిని అనుసరించి 1,2,3 మరియు 4 సారాంశములు ఇవ్వబడినవి. ఈ ప్రవచనాలు అన్ని సాధారణ అంశాలు. ఇవి సత్యము అనుకొని ఇవ్వబడిన సారాంశములలో సరైన దానిని గుర్తించండి.**

**19. ప్రవచనాలు :**

**ఎ. కలములు అన్నియు పుస్తకాలు**

**బి. పుస్తకములన్నియు మేజా బల్లలు.**

సారాంశములు :

1. కలములు అన్నియూ మేజా బల్లలు
2. మేజా బల్లలు అన్నియు కలములు
3. పుస్తకములు అన్నియు కలములు
4. కొన్ని మేజా బల్లలు మాత్రమే పుస్తకాలు.

1. 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
2. 1 మరియు 4 మాత్రమే అనుసరిస్తాయి.
3. 1 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
4. అన్ని సారాంశాలు అనుసరిస్తాయి.
5. ఏదీ అనుసరించదు.

**20. ప్రవచనాలు :**

**ఎ. ఏ రైలూ ఒక బస్సు కాదు.**

**బి. ఏ బస్సూ ఒక ట్రక్ కాదు.**

సారాంశములు :

1. ఏ రైలూ ఒక ట్రక్ కాదు.
2. ఏ ట్రక్ ఒక బస్సు కాదు.
3. కొన్ని రైళ్ళు ట్రక్లు
4. కొన్ని ట్రక్లు రైళ్ళు.

1. 1 మాత్రమే అనుసరిస్తాయి.
2. 2 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
3. 1 మరియు 2 మాత్రమే అనుసరిస్తాయి.
4. అన్ని సారాంశాలు అనుసరిస్తాయి.
5. ఏదీ అనుసరించదు.

**21. ప్రవచనాలు :**

**ఎ. కొన్ని క్రొవ్వొత్తులు, కర్రలు కావు.**

**బి. అన్ని పెన్సిళ్ళు, కర్రలు**

**సారాంశములు :**

1. కొన్ని క్రొవ్వొత్తులు పెన్సిళ్ళు
2. కొన్ని క్రొవ్వొత్తులు పెన్సిళ్ళు కావు.
3. క్రొవ్వొత్తులు అన్నియు కర్రలు
4. కర్రలు కొన్ని క్రొవ్వొత్తులు.

1. 3 మాత్రమే అనుసరిస్తుంది.
2. 3 మరియు 4 మాత్రమే అనుసరిస్తాయి.
3. 4 మాత్రమే అనుసరిస్తుంది.
4. 2 మాత్రమే అనుసరిస్తుంది.
5. ఏదీ అనుసరించదు.

**22. ప్రవచనాలు :**

**ఎ. ఏ మనిషి మంచివాడు కాదు.**

**బి. మంచి మనుషులు కొంతమంది యోగులు.**

**సారాంశములు :**

1. కొంతమంది మనుషులు కారు యోగులు.
2. మనుషులు అందరూ యోగులు.
3. యోగులు కొంతమంది మనుషులు కారు.
4. యోగులు అందరూ మనుషులు.

1. 1 మాత్రమే అనుసరిస్తుంది.
2. 1 మరియు 3 మాత్రమే అనుసరిస్తాయి.
3. 4 మాత్రమే అనుసరిస్తుంది.
4. 3 మాత్రమే అనుసరిస్తుంది.
5. ఏదీ అనుసరించదు.

**జవాబులు :**

1.3 2.2 3.2 4.1 5.2 6.4. 7.4 8.3 9.3 10.4 11.4 12.2 13.4 14.4 15.2 16.2 17.4 18.3 19.2 20.3 21.4 22.2

## పవర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం




మాచర్ల, మేజర్‌న్యూస్:
రోజు వారీ జీవనానికి కష్టంగా ఉండి, వారి వారి పనులు సైతం చేసుకోలేని పేద వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలం దిస్తున్నట్లు పవర్ ఫౌండేషన్ అధ్యక్షులు, లాయర్ జి. జయానంద రావు పేర్కొన్నారు. పట్టణంలోని పూర్ణయ్య షెడ్డు ప్రాంతంలో నివాసముంటున్న కొనియాల కృష్ణాంజనేయచారి,వృద్ధ దంపతుల కు పూటగడవటం కష్టంగా ఉండి జీవనానికి ఇబ్బంది పడుచున్న పరిస్థితులను గమనించిన సంఘ సభ్యులు వారికి నెలకు సరిపడా రూ.5వేల విలువైన 25 కేజీల బియ్యం, నిత్యవసర నరుకులు, కొంత నగదు అందజేసినట్లు తెలిపారు. అనంతరం అధ్యక్షులు, లాయర్ జి. జయానందరావు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న నిరుపేదలకు నిత్యావసర నరుకులు అందజేయడమే పవర్ ఫౌండేషన్ సేవా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గురజాల అప్పారావువారి సభ్యులు కడియం అన్నారావు, రంగానాయక్, రత్నారావులు పాల్గొన్నారు

## ముదిరాజులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే పిఆర్కె





మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
నియోజకవర్గంలో మొదటి నుంచి పిన్నెల్లి కుటుంబా నికి అన్ని విధాల అండగా ఉంటున్న ముదిరాజులకు అన్ని విధాల అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సాగర్ రోడ్ లోని గొర్రెల మండి వద్ద 15 సెంట్లు స్థలంలో కళ్యాణ మండపానికి శంకుస్థాపన నిర్వ హించి ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన ముదిరాజుల ఆర్థిక అభివృద్ధి కోసం తాను ఎప్పుడు ముందుంటానని ఈ నేపథ్యంలోనే సుమారు కోటి రూపాయల విలువ కలిగిన స్థలంలో కళ్యాణ మండపాన్ని నిర్మించేందుకు స్థలంతో పాటు 20 లక్షల నగదు అందజేస్తున్నామని, అదనంగా మరో 15 లక్షలు కూడా అందించి వారి కళ్యాణ మండపాన్ని పూర్తిచేసేలా అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో వారిని రాజకీయంగా మరింత ముందుకు తీసుకుపోయేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంతకుముందు ముందుగా ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలో సందడి చేశారు. సభా ప్రాంగణానికి విచ్చేసిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ ముదిరాజ్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వెలుగు మద్దిలేటి స్వామి ముదిరాజ్‌కు బ్యాండ్ మేళాలతో పురోహితులు వేదమంత్రాలు మధ్య ముదిరాజ్ మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, రాష్ట్ర యువజన కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, 24 వ వార్డు కౌన్సిలర్ తాళ్ల గోవర్ధని, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి వల్లి బోయిన రాజు, జిల్లా కార్యదర్శి చిట్టేటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు కోల ఏడుకొండలు, జిల్లా అధ్యక్షులు గొడుగు శంకర్, కాశీపోయిన ఆంజనేయులు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాల బోయిన పాపారావు, కోరట రమణ, రెబ్బలపల్లి సాయి, కోరట సీతయ్య, తాళ్ల కొండలు, బొడ్డు నరసింహారావు, ఆరే చేన్నయ్య, సీతారామయ్య, బైరు రామారావు, మేడ బోయిన గురు ప్రసాద్, బొజ్జ అంజిబాబు, బొమ్మర భోయిన రామయ్య, బొట్ల శ్రీనివాసరావు, పోతురాజు వెంకటేశ్వర్లు, కార్యక్రమానికి కొరటా రమణ సభాధ్యక్షత వహించారు.

## జానపాడులో బాబు ష్యూరిటి, భవిష్యత్తుకు గ్యారెంటీ



పిడుగురాళ్ల రూరల్ మేజర్‌న్యూస్:
మండలంలోని జానపాడు గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ పై,ఉమ్మడి మేనిఫెస్టో తో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉమ్మడి మేనిఫెస్టో ప్రతి ఇంటికి అందజేస్తూ, మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలు తెలియపరుస్తూ అవగాహన కార్యక్రమం చేపట్టారు.అందులో భాగంగా మాజీ మండల అధ్యక్షులు చింతలపూడి రామ్మూర్తి ఆధ్వర్యంలో జనసేన నాయకులతో కలిసి విజయవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

## మైదానాల్ని పాడుబెట్టి... జగన్ దొంగాటలు: మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట మేజర్ న్యూస్
గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో క్రీడా సౌకర్యాలను అస్తవ్యస్తం చేసి గాలికి వదిలేసిన జగన్ ఇప్పుడు ఆడుదాం ఆంధ్రా పేరిట దొంగాట ఆడుతున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజ మెత్తారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో కనీసం ఒక్క స్టేడియమైనా నిర్మించారా అని సూటిగా ప్రశ్నించారు. నవ్యాంధ్రలో క్రీడలకు అధిక ప్రాధాన్యమివ్వడం ద్వారా రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో నిలపాలని చంద్రబాబు కన్న కలల్ని సర్వనాశనం చేసిన విధ్వంసకారుడు జగన్ అని ఆయన మండిపడ్డారు. నిజానికి ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో క్రీడలు, వ్యాయామం ఓ భాగం కావాలని పోటీతత్వాన్ని అలవరచుకుని ఉన్నతస్థానా లకు ఎదిగేందుకు అక్కడే బాటలు పడతాయన్నారు ప్రత్తిపాటి. స్థానికంగా నాదెండ్ల మండలం గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీలో ఆర్‌జీసీ బాయ్స్ ఆధ్వర్యంలో టెన్నిస్‌బాల్ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన



ప్రారంభించారు. ఆ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యాయామం, క్రీడల సాధనతో శారీరక దృఢత్వం పెంపొందించుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యానికి, మానసిక ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయని, అందుకే యువతకు చదువుతో పాటు క్రీడలూ ఎంతో అవసరం అన్నారు. దురదృష్టవశాత్తు జగన్‌పాలనలో అన్ని రంగాల్లానే క్రీడలూ తీవ్ర నిర్లక్ష్యం, నిరాదరణకు గురయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికలకు ముందు ప్రచారం కోసం ఆడుదాం ఆంధ్రా.. పేరిట కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న సర్కారు.. సాధన కు అవసరమయ్యే మైదా నాల్ని ఇంతకాలం ఎందు కు పట్టించుకోలేదో చెప్పాలని ప్రశ్నించారు. తెదేపా ప్రభుత్వంలో క్రీడలను ప్రోత్సహించాలని క్రీడా వికాస కేంద్రాల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్య మిస్తే వాటిని కూడా మూలకు చేర్చిన నిర్వాకం జగన్ ప్రభుత్వానిది అని మండిపడ్డారు. నవ్యాంధ్రలో తెదేపా ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రతి నియోజకవర్గానికి మినీ స్టేడియం మంజూరు చేసి రూ.2 కోట్ల చొప్పున కేటాయించిందన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆ స్ఫూర్తి కొరవడిన కారణంగా నే ఎక్కడ చూసినా క్రీడా సౌకర్యాలు లేక యువత అవస్థలు పడాల్సి వస్తోందని, తెలుగుదేశం ప్రభుత్వం రాగానే వారందరి ఆకాంక్షలు నెరవేర్చుతామని హామీనిచ్చారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ఇనగంటి జగదీష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం





దాచేపల్లి మేజర్‌న్యూస్
దాచేపల్లి మండలం గ్రామాలపాడు గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవాన్ని పిడుగురాళ్ల జడ్పిటిసి జంగా వెంకట కోటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాసన మండల ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి పూజ మహోత్సవాన్ని దగ్గరుండి తిలకించారు పూజారి శ్రీనివాసాచార్యులు 18 రకాలతో అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి పాటలతో కేరళ వాయిద్యాలతో ప్రాంగణం మారుమోగింది. మాల ధరించిన అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్మికులకు సంఘీభావం తెలిపిన కెసిపి కార్మికులు

మాచర్ల, మేజర్‌న్యూస్:
తమ డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు నాయక్, సిఐటియు నాయకులు బండ్ల మహేష్ కెసిపి ఫ్యాక్టరీ కార్మికులు ఆదివారం కలిసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండారు శ్రీను, వెంకయ్య, వెంకటరమణ, సత్యం, తదితరులు పాల్గొన్నారు.



## క్షతగాత్రులను రక్షించిన రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
నరసరావుపేట మార్గంలో నాదెండ్ల మండల పరిధిలోని ఇర్లపాడు వద్ద, కనపర్రు నుండి బైక్ మీద చిలకలూరిపేట వస్తున్న ప్రయాణికులను నరసరావుపేట వైపు వెళ్తున్న కారు ఢీ కొంది. ద్విచక్ర వాహనంపై వెళు తున్నవారు కింద పడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సమయంలో నరసరావుపేట వెళ్తున్న చిలకలూరిపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మల్లెల రాజేష్ నాయుడు తన కాన్వాయ్ ని ఆపి హుటాహుటిన అంబులెన్సును పిలిపించారు. క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి స్వయంగా దగ్గరుండి తరలించి హాస్పిటల్ వైద్యులకు ఫోన్ చేసి క్షతగాత్రులకు వెంటనే అవసరమైన చికిత్సను అందించాలని ఆదేశించారు.